RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక



సంపుటి - 01 సంచిక - 224 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ శనివారం 6 ఏప్రిల్ 2024


# శవ రాజకీయాలు చేయడం వైసిపి డిఎన్ఏ లోనే ఉంది..!



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 05:** రాష్ట్రంలో పింఛనుదారుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. జగన్ తక్షణమే సీఎం పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.తండ్రి చనిపోతే రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారని.. బాబాయ్‌ను చంపేసి మళ్లీ దండేసి సానుభూతి పొందారని వ్యాఖ్యానించారు. వైకాపా నేతలు శవరాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. పింఛన్ల విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టి వారికి తప్పుడు సమాచారం ఇవ్వడం దారుణమన్నారు. వాలంటీర్ వ్యవస్థను తామూ కొనసాగిస్తామని పునరుద్ఘాటించారు.

"పింఛన్లపై జరుగుతున్న కుట్రలో అధికారులు భాగస్వాములు కావడం దుర్మార్గం. ఓడిపోతామని తెలిసే రూ.13వేల కోట్లు కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు. పింఛన్లు డోర్ డెలివరీ చేయొద్దని ఈసీ ఎక్కడా చెప్పలేదు. నగదును ముందుగానే డ్రా చేసి పెట్టుకోవాలి కదా! వాలంటీర్లను ఎన్నికల కోసం ఉపయోగించుకోవాలని ఈ పన్నాగం పన్నారు. మీ స్వార్థం కోసం ఇబ్బంది పెడతారా? వారిపై కేసులు పెడితే ఉద్యోగాలు ఎలా వస్తాయి? మీ గెలుపు కోసం వైసీపీ ప్రభుత్వం కావాలని పింఛన్ల విషయంలో వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సైకో ముఖ్యమంత్రి వృద్ధులను ఇబ్బందిపెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. శవ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏలో ఉన్నాయని విరుచుకుపడ్డారు.

# హత్య రాజకీయాలు లేకుండా ఉండాలంటే జగన్ ను ఓడించాలి..!



**ఆంధ్ర ప్రగతి కడప ఏప్రిల్ 05:** కడప ఎంపీగా బరిలోకి దిగుతున్న ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల స్పష్టమైన కార్యాచరణతో ప్రచారం ప్రారంభించారు. బస్సు యాత్ర ప్రారంభించిన ఆమె.. కడప ఓటర్లకు సూటిగా చెప్పాలనుకున్నది చెబుతున్నారు.ఎన్నికల బరిలో ఉన్నది వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె.. వైఎస్ వివేకానందరెడ్డిని చంపిన హంతకుడు అని.. న్యాయం వైపు నిలబడాలని షర్మిల కోరుతున్నారు. షర్మిల ప్రశ్న.. ప్రజల్లోకి వెళ్లే అవకాశం కనిపిస్తోంది. ఈ అంశంపై చర్చ జరిగితే.. వైఎస్ అవినాష్ రెడ్డికి గడ్డు పరిస్థితి ఎదురు కానుంది. హంతకులు చట్టసభల్లోకి వెళ్లకూడదని.. కానీ హంతకులకు టిక్కెట్ ఇచ్చిన జగనన్న దుర్మార్గం చేస్తున్నాడన్నారు. ఇద్దర్నీ ఓడించాలని షర్మిల పిలుపునిస్తున్నారు. షర్మిలకు జిల్లా వ్యాప్తంగా పరిచయాలు ఉన్నాయి. ఆమెపై సానుభూతి ఉంది. కానీ అధికారంలో ఉన్న పార్టీ.. జగన్ భయం కారణంగా చాలా మంది తెర ముందుకు రావడం లేదు. తల్లి విజయలక్ష్మి మద్దతు కూడా షర్మిలకే ఉందని బంధు వర్గానికి ఇప్పటికే క్లారిటీ వచ్చింది. వైఎస్ వివేకా కుమార్తె సునీత కూడా ప్రచారంలో పాల్గొన్నారు. షర్మిలకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు.

కడప ఎంపీ ఎన్నికల ఎజెండాగా వివేకా హత్య కేసును మారిస్తే.. ఓటర్లు కూడా అలాగే చీలిపోయే అవకాశం ఉంది. వివేకా హంతకుడికా.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డకా ఓటు అనే ఆలోచన వస్తే.. ఎంత కరుడు గట్టిన వైసీపీ ఫ్యాన్ అయినా.. అవినాష్ రెడ్డికి ఓటు వేయలేరు. అందుకే షర్మిల ఈ లాజిక్ తో ఎన్నికల్లో దూకుడుగా ప్రచారం చేసే అవకాశం కనిపిస్తోంది.

# వైసిపి ఓటమి ఖాయం..

## నటుడు పృథ్వి సంచలన వ్యాఖ్యలు..!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 5: జగనన్న వదిలిన బాణం వైకాపానే పొడుస్తోందని సినీనటుడు, జనసేన నేత పృథ్వీ అన్నారు. జగన్ వదిలిన బాణం పోటు దెబ్బ 12శాతం ఓట్లపై ప్రభావం చూపుతుందన్నారు.ఉండవల్లిలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో ఆయన సమావేశమయ్యారు. తెదేపా, జనసేన, భాజపా ఉమ్మడి ప్రచార కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా పృథ్వీ మాట్లాడుతూ.. ఈ నెల 18నుంచి ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ ఎన్నికల్లో వైకాపా ఓటమి ఖాయమన్నారు. 2019లో వైకాపా విజయానికి తాడేపల్లిలో టపాసులు కాల్చానని గుర్తు చేసుకున్న ఆయన.. ఈసారి వైకాపా ఓటమికి మళ్లీ అక్కడే టపాసులు కాల్చుతానని చెప్పారు. సీఎం జగన్‌కు ప్రజలతో పాటు ప్రకృతి కూడా జవాబిస్తుందన్నారు.

# చంద్రబాబు పద్మవ్యూహంలో.. జగన్ అర్జునుడా..? అభిమన్యుడా...?





ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 05: చంద్ర బాబు రాజకీయ చాణక్యుడు. నాలుగున్నర దశాబ్దాల్లో రాజకీయంగా రాటు దేలిన వ్యక్తి. ఎక్కడ ఏం మాట్లాడాలో ఆయనకు తెలిసినట్లు మరెవరకీ తెలియదంటే అతిశయోక్తి కాదేమో.ప్రత్యర్థి ఎంతటి వాడైనా అంచనా వేయగలరు. అందుకు అనుగుణంగా మాట్లాడగలరు. పరిస్థితిని బట్టి స్టెప్ తీసుకొని.. తన చెప్పు చేతల్లోకి తెచ్చుకోగలరు. గత ఎన్నికల్లో మోదీని విమర్శించి తగిన మూల్యం చెల్లించుకున్న ఆయన ఈ సారి ఆ పొరపాటుకి తావివ్వకుండా బీజేపీని తన ట్రాక్ లోకి తెచ్చుకొన్నారు.గత ఎన్నికల్లో చంద్రబాబుపై జగన్ పై చేయి సాధించారు. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లు చంద్రబాబుపై ఉన్న కోపంతో జగన్ కు బీజేపీ నుంచి అంతులేని సాయం లభించింది. చిరకాల ప్రత్యర్థి కేసీఆర్ నుంచి కూడా జగన్ కు మద్దతు లభించింది. చంద్రబాబు కి అంతర్గతంగా ఉన్నశత్రువులు సైతం జగన్ తో చేతులు కలిపారు. అందరూ కలిసి కొట్టడంలో ఆయన ఒంటరి అయ్యారు. కానీ ఆ ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకున్న ఆయన ఈ సారి జగన్ ను ఒంటరి చేశారు. తనపై చేసిన ప్రయోగాన్ని అతనిపైనే తిప్పికొడుతున్నారు.

కూటమి పెట్టి రాజకీయంగా తనకు శత్రువులు లేకుండా చేసుకున్నారు. ఇప్పుడు ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు జగన్ నే విమర్శిస్తున్నాయి. దీంతో పాటు కేంద్రం మద్దతుతో ఈసీ ద్వారా తన మనుషులను అధికారులుగా పెట్టించగలుగుతున్నారు. మరోవైపు వైసీపీ ముఖ్య నాయకులను టీడీపీలోకి చేర్చుకొని.. ఆ పార్టీ లోపాలను, ఆర్థిక మూలాలను దెబ్బకొడుతున్నారు. వివేకానంద రెడ్డి కేసు నిత్యం వార్తల్లో ఉండేలా అతని కుమార్తె సునీత, జగన్ సోదరి షర్మిళ చేత నిత్యం మాట్లాడిస్తున్నారు. ప్రజల అటెన్షన్ ను డైవర్ట్ చేస్తూ.. వివేకా హత్య కేసులో జగన్ పాత్ర ఉందని ఆరోపిస్తూ.. పత్రికల, టీవీల ద్వారా ప్రచారం చేయిస్తున్నారు. తాను చెబితే నమ్మరని పవన్, బీజేపీ ద్వారా సూపర్ సిక్స్ పథకాల గురించి చెప్పిస్తున్నారు. ఇలా తన లోపాలను సరిదిద్దుకుంటూ.. చాలా వ్యూహాత్మకంగా వైసీపీని.. సీఎం జగన్ ను అష్టదిగ్బంధనం చేస్తున్నారు.

# రెడ్ బుక్ పేరు చెబితే వైసీపీ నాయకుల్లో వణుకు మొదలైంది..!



ఆంధ్ర ప్రగతి ఉండవల్లి ఏప్రిల్ 05: సార్వత్రిక ఎన్నికల వేళ తెదేపాలో భారీగా చేరికలు జరిగాయి. అనంతపురం, గుంటూరు జిల్లాల నుంచి పలువురు నేతలు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.గుంటూరుకు చెందిన తాడిశెట్టి మురళీ సహా పలువురు నేతలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. వైకాపా ఏపీని ఖాళీ చేసే పరిస్థితి ఇప్పుడే వచ్చిందన్నారు. రెడ్ డైరీ అంటే ప్రతి ఒక్కరిలోనూ వణుకుమొదలైందని తెలిపారు. తెదేపా ప్రకటించిన సూపర్ 6 పథకాలు తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# వైసీపీకి గుడ్ బై చెప్పిన.. ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్..!

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 05:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయం కాస్తా రసవత్తరంగా మారింది. టికెట్ ఆశించి భంగపడిన నాయకులు ఒక్కొక్కరుగా పార్టీ వీడుతున్నారు.ముఖ్యంగా వైసీపీకి ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముఖ్యనేతలు అంతా పార్టీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. పల్నాడు జిల్లాకు చెందిన ముఖ్య నేత ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వైసీపీని వీడిన సంగతి తెలిసిందే. ఈనెల 6న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరబోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింగి. అనంతపురం జిల్లా వైసీపీ కీలక నేత, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పార్టీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో వైసీపీకి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు శాసనమండలి చైర్మన్‌కు తన రాజీనామా పత్రాన్ని పంపించారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించాలంటూ విజ్ఞప్తి చేశారు. మరోవైపు వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ సీఎం జగన్‌కు మెయిల్, ఫ్యాక్స్ ద్వారా లేఖ పంపించినట్లు తెలుస్తోంది. దీపిక నియామకంపై తీవ్ర అసంతృప్తి ఇకపోతే రిటైర్డ్ పోలీస్ అధికారి అయిన మహ్మద్ ఇక్బాల్ వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. నాటి ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ చేతిలో మహ్మద్ ఇక్బాల్ ఓటమిపాలయ్యారు. అనంతరం వైసీపీ అధినేత జగన్.. మహ్మద్ ఇక్బాల్‌కు ఎమ్మెల్సీ పదవి



ఇచ్చారు. అనంతరం హిందూపురం ఇన్‌చార్జిగా నియమించారు. హిందూపురం అసెంబ్లీ ఇన్‌చార్జిగా నాలుగేళ్లపాటు పనిచేసిన తర్వాత ఆయననున ఆ స్థానం నుంచితప్పించారు. దీపికను హిందూపురం అసెంబ్లీ ఇన్‌చార్జిగా ప్రకటించారు. అనంతరం మహ్మద్ ఇక్బాల్‌కు పార్టీలో ఎలాంటి పదవులు కట్టబెట్టలేదు. దీంతో నాటి నుంచి మహ్మద్ ఇక్బాల్ వైసీపీ అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మహ్మద్ ఇక్బాల్ వైసీపీకి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

### టీడీపీలో చేరతారనే చర్చ

ఇకపోతే ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ టీడీపీలో చేరబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం ఇక్బాల్ హైదరాబాద్‌లో ఉంటూనే టీడీపీలోకి టచ్‌లోకి వెళ్లారు. సత్యసాయి జిల్లా టీడీపీ నేతలతో ఇప్పటికే ఇక్బాల్ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. త్వరలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణతో భేటీ అయ్యే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. హిందుపురం ఎంపీ సీటు నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే హిందూపురం లోక్‌సభ అభ్యర్థిగా బీకే పార్థసారథిని టీడీపీ అధిష్టానం ఖరారు చేసింది. అయితే పోటీకి బీకే పార్థసారథి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో నిజాముద్దీన్ వంటి మైనార్టీ అభ్యర్థి హిందూపురం ఎంపీగా గెలుపొందారు. ఈ క్రమంలో తాను కూడా టీడీపీ నుంచి అక్కడ పోటీ చేస్తే ఎంపీగా గెలవచ్చని ఇక్బాల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఇంతకీ ఇక్బాల్ వైసీపీ వీడి టీడీపీలో చేరతారా?లేక ఇక రాజకీయాలకే దూరం అవుతారా? అన్న చర్చ పొలిటికల్ సర్కిల్‌లో జరుగుతుంది.

# నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వక కలిసిన

## మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమానికి నంద్యాల కు వచ్చిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెల 9 వ తేదీన వైసిపి ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన వార్తను విని తట్టుకోలేక మరణించిన కార్యకర్తల మరియు అభిమానుల కుటుంబాలను చంద్రబాబు సతీమణి నారా భవనేశ్వరి "నిజం గెలవాలి" అనే పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పరామర్శించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు అరెస్టు వార్తను విని తట్టుకోలేక మృతి చెందిన నంద్యాల 34 వ వార్డు వి.సి.కాలనీ కు చెందిన గాజుల అబ్దుల్ రహీం (52 సం") అలాగే 13 వ వార్డు టెక్కే కు చెందిన వేములపాడు గురువరాజు కుటుంబాలను పరామర్శించడానికి నంద్యాలకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా



చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని నంద్యాల తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి స్వాగతం పలికి దగ్గరుండి ఆమెను మృతిచెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరమ్మ కి పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్



గౌడ్, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఎన్.ఎండి.ఫరూక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏ.వి.సుబ్బారెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎండి.ఫిరోజ్, 34 వ వార్డ్ కౌన్సిలర్ మాబువలి గారు, 13 వ వార్డ్ టీడీపీ ఇంచార్జి చిలకల సుబ్బరాయుడు, నంద్యాల పట్టణ, నంద్యాల మండల గోస్పాడు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# హత్య కేసులో రెండవ ముద్దాయి అరెస్ట్

## -సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ముద్దాయి అరెస్ట్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
2017 వ సంవత్సరములో నంద్యాల టౌన్, టెక్కే ప్రాంతానికి చెందిన గంగు ఆనంద్ కుమార్ ఏ ఆనంద్ ఏ సుబ్బరాయుడు అనునతడు తాను నంద్యాల పెద్ద చర్చ్ డయాసిస్ యొక్క సెక్రటరీ అని, ఎయిడెడ్ టీచర్ల ఉద్యోగాలు ఇప్పిస్తాను అని చెప్పి నమ్మించి తిరుపతి ఎం.ఆర్. పల్లికి చెందిన కొప్పల సురేంద్ర, అరవ సోమశేఖర్ రెడ్డి ఇంకా 30 మందితో అధిక మొత్తములో డబ్బులు వసూలు చేసుకున్నాడు. తరువాత నంద్యాల డయాసిస్ నందు ఎలాంటి ఉద్యోగాలు లేవని, తాము మోసపోయినామని తెలుసుకున్న బాధితులు గంగు ఆనంద్ ను తాము కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వమని ఒత్తిడి చేయగా గంగు ఆనంద్ తనభార్య అయిన గంగు యోగేశ్వరి పేరుమీద నంద్యాల టౌన్ టెక్కే లోని ఇంటిని బాధితులు అయిన సోమశేఖర్ రెడ్డి, అరవ లొకేశ్వర రెడ్డి మరియు లక్ష్మి రెడ్డి పేర్లతో రిజిస్టర్ చేయించి, తాను డబ్బులు కట్టి ఇంటిని విడిపించుకుంటాను అని చెప్పినాడు. కానీ ఎంతకూ గంగు ఆనంద్ డబ్బులు తిరిగి చెల్లించ నందున 11.11.2019 వ తేదీన బాధితులు అయిన కొప్పల సురేంద్ర, సోమశేఖర్ రెడ్డి ఇంకా కొంతమంది కలసి నంద్యాల టౌన్, టెక్కే నందలి గంగు ఆనంద్ ఇంటివద్దకు వెళ్ళి తాము కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగగా, ఎలాగైనా డబ్బులు ఇవ్వకుండా ఎగరగొట్టాలనే ఉద్దేశ్యముతో ముందుగా వేసుకున్న పథకం ప్రకారం గంగు ఆనంద్ అతని భార్య గంగు



యోగేశ్వరి, వారి కుమారుడు గంగు యువరాజ్ లు కలసి వారిపై దాడి చేసి, కొప్పల సురేంద్ర, అరవ సోమశేఖర్ రెడ్డి లను కత్తులతో పొడవగా ఇద్దరికీ రక్త గాయాలు అయినావి. అందులో గాయపడిన అరవ సోమశేఖర్ రెడ్డి చికిత్స పొందుతూ కొలుకొనలేక చనిపోయినాడు. ఈ ఘటనపై నంద్యాల 2 టౌన్ పోలీసు స్టేషన్ నందు Cr.No.199/2019 గా హత్య కేసు నమోదు అయినది. ఈ కేసులో మొదటి ముద్దాయి అయిన గంగు ఆనంద్ కుమార్, మూడవ ముద్దాయి అయిన అతని భార్య గంగు యోగేశ్వరి లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండు కు పంపినారు. ఈ కేసులోని రెండవ ముద్దాయి అయిన గంగు ఆనంద్ కుమారుడు గంగు యువరాజ్ 2019 వ సంవత్సరం నుండి పోలీసులకు దొరక కుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. కానీ గంగు యువరాజ్ యొక్క పాస్ పోర్ట్ నెంబరు ను తెలుసుకొని, జిల్లా ఎస్.పి అన్ని ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లకు లుక్ అవుట్ నోటీస్ లు పంపి, అతడు దేశం నుండి తప్పించుకొని వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ విషయాలు తెలియని ముద్దాయి అయిన గంగు యువరాజు భారత దేశం నుండి కజకిస్తాన్ దేశానికి వెళ్లిపోవాలనే ఉద్దేశ్యము తో న్యూ ఢిల్లీ లోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ అధికారులకు దరఖాస్తు చేసుకొనగా, పరిశీలనలో ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ అధికారులు కనిపెట్టి, ఆ సమాచారమును నంద్యాల జిల్లా ఎస్.పి కి తెలుపగా నంద్యాల జిల్లా ఎస్.పి కె. రఘువీర్ రెడ్డి వెంటనే స్పందించి, నంద్యాల డి.ఎస్.పి శ్రీ. యన్. రవీంద్రనాథ రెడ్డి అధ్వర్యంలో నంద్యాల టూ టౌన్ సి.ఐ శ్రీ, కె. రాజా రెడ్డి మరియు సిబ్బంది ఏ.ఎస్.ఐ శ్రీ. బి. జఫ్రుల్లా ఖాన్, పి. సి. శ్రీ. పి. కైలాస్ లను నియమించగా వారు న్యూ ఢిల్లీ కి వెళ్ళి, గంగు యువరాజ్ ను స్వాధీనము లోనికి తీసుకొని నంద్యాల కు తీసుకొని వచ్చి, ఈ దినము అనగా 5 వ తేదీన నంద్యాల జె.ఎఫ్.సి.యం ఎదుట హాజరు పరచగా, నంద్యాల జె.ఎఫ్.సి.యం గంగు యువరాజ్ కు రిమాండ్ విధించినారు.

ఈ కేసులోని ముద్దాయి అయిన గంగు యువరాజ్ అరెస్టు విషయము లో నంద్యాల టూ టౌన్ సి.ఐ శ్రీ, కె. రాజా రెడ్డి మరియు సిబ్బంది ఏ.ఎస్.ఐ బి. జఫ్రుల్లా ఖాన్, పి. సి. శ్రీ. పి. కైలాస్ లను నంద్యాల జిల్లా ఎస్.పి కె. రఘువీర్ రెడ్డి మరియు నంద్యాల డి.ఎస్.పి శ్రీ. యన్. రవీంద్రనాథ రెడ్డి ప్రత్యేకముగా అభినందించినారు.

# కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ

## : నారా భువనేశ్వరి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుల శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని గత సంవత్సరం సెప్టెంబర్ నెల 9 వ తేదీన వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన వార్తను విని తట్టుకోలేక మరణించిన కార్యకర్తల మరియు అభిమానుల కుటుంబాలను చంద్రబాబు సతీమణి నారా భవనేశ్వరి "నిజం గెలవాలి" అనే పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పరామర్శించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు అరెస్టు వార్తను విని తట్టుకోలేక మృతి చెందిన నంద్యాల 34 వ వార్డు వి.సి.కాలనీ కు చెందిన గాజుల అబ్దుల్ రహీం (52 సం") అలాగే 13 వ వార్డు టెక్కే కు చెందిన వేములపాడు గురువరాజు (34 సం") కుటుంబాలను పరామర్శించడానికి నంద్యాలకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ని మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ స్వాగతం పలికి దగ్గరుండి ఆమెను మృతిచెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరమ్మ కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి



మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక తెలుగుదేశం పార్టీ అన్నారు . ప్రజల సంక్షేమం , ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు కార్యకర్తలను కాపాడుకుంటూ తెలుగుదేశం పార్టీ ఉంటుందని . చంద్రబాబు చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏ.వి.సుబ్బారెడ్డి , రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి , ఏవిఆర్ ప్రసాద్ , జిల్లెల శ్రీరాములు , 34 వ వార్డ్ టిడిపి ఇంచార్జి అహ్మద్ హుస్సేన్ , 13 వ వార్డ్ టీడీపీ ఇంచార్జి మాజీ కౌన్సిలర్ మధు సాయి , నంద్యాల పట్టణ,





నంద్యాల మండల %డ% గోస్పాడు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మిడుతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ కవాతు.

### ఎన్నికల నిబంధనల గురించి గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహణ -ఇన్స్పెక్టర్ విజయభాస్కర్.



ఆంధ్ర ప్రగతి మిడుతూరు ఏప్రిల్ 05:
నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు డి.ఎస్.పి శ్రీ శ్రీనివాసరావు మరియు నందికొట్కూరు రూరల్ సీఐ విజయ్ భాస్కర్ సూచనలతో, మిడ్తూరు మండల ఎస్సై జగన్ మోహన్ మరియూ సిబ్బంది కలిసి 5 వ తేదీన సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8.20గంటల వరకు రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టి లో పెట్టుకుని మిడ్తూరు మండల పరిధి లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం లో ఎలక్షన్లు జరిగే విధంగా చూడాలనే ఉద్దేశంతో బిఎస్ఎఫ్ సిబ్బంది మరియు మిడ్తూరు పోలీస్ ఫోర్స్ తో కలిసి ఈవెనింగ్ సెషన్ లో భాగంగా చింతలపల్లి , ఖాజీపేట , వీపనగ%శీ%ల్ల గ్రామాలలో బిఎస్ఎఫ్ సిబ్బందితో ఫుట్ పెట్రోలింగ్/ ఫ్లాగ్ మార్చ్ చేయడమైనది ఇందులో భాగంగా సదరు ఏరియాలో నందు నివసించు ప్రజలకు తమ యొక్క ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించే విధంగా భరోసా కల్పించడం అయినది మరియు గ్రామం లో వున్న రౌడీలు, నాయకులు, సాధారణ ప్రజలతో కలిపి మీటింగ్స్ పెట్టి వారికి తగు హెచ్చరికలు, ఎన్నికలకు సంబంధించి చేయకూడని మరియు చేయవలసిన పనుల గురించి వివరించడం జరిగింది.

# మహానందీశ్వరుని సేవలో ప్రముఖులు పూజలు.

ఆంధ్ర ప్రగతి మహానంది, ఏప్రిల్ 05:
మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త పి.రజనీ కుటుంబ సభ్యులతో,కర్నూలు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి శ్రీనివాస రావు కుటుంబ సభ్యులతో శుక్రవారం పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం,



కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా,వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్, ఆలయ ఏఈవో మధు, తదితరులు పాల్గొన్నారు.

# గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

ఆంధ్ర ప్రగతి ఉయ్యాలవాడ ఏప్రిల్ 05:
భగవద్గీత ముక్తికి త్రోవ చూపుతుందని ధర్మప్రచారకులు మద్దయ్య స్వామి అన్నారు. ఉయ్యాలవాడ మండలం, అల్లూరు గ్రామంలోని శ్రీ జనార్ధన స్వామి దేవస్థానం నందు మంగళవారం నుండి జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు , రోజు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ధార్మిక కార్యక్రమాల ముగింపు



సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మరియు ఆలయ ధర్మకర్త ఆరికట్ల శివరామ కృష్ణారెడ్డి, శివరామ సుబ్బయ్య, బుడ్డా శివ మోహన్ రెడ్డి, కృష్ణమోహన్, కె. సుబ్బరామయ్య, గొల్ల నాగరాజు, బుడ్డా దిబ్బారెడ్డి, ఆరికట్ల నారాయణమ్మ, బోరెడ్డి శ్రీదేవి, దుత్తల సీతమ్మ, చల్లా రామలక్ష్మమ్మ, మద్దెల రమాదేవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పాణ్యం ఎస్సి హాస్టల్ లో జగజీవన్ రామ్ జయంతి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 05: పాణ్యం ఎస్సీ హాస్టల్ లో దళితబాంధవుడు, ఆశజ్యోతి శ్రీ బాబూ జగజ్జీవన్ రామ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా నాయకుడు బత్తిని ప్రతాప్, అనంతరం అయన జాతీయోద్యమనేతగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప సంఘసంస్కర్తగా గొప్ప పాలనాదక్షకుడిగా మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఈ దేశానికి అందించిన సేవలు నిరుపమానం. నేడు ఆ




మహనీయుడి జయంతి సందర్భంగా ఘనంగా. పాణ్యం ఎస్సీ హాస్టల్ లో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా సహాయక కార్యదర్శి బత్తిని ప్రతాప్ నివాళులు అర్పించి ఆయన 116 వ పుట్టిన రోజు సందర్భంగా అయన ఆశయాలు సాధించేవరకు పోరాడతాం అన్నారు, తరువాత, కేకు కట్ చేసి విద్యార్థులకు స్వీట్ లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో మండలం నాయకుడు కార్తీక్, రాజు, దినకర్ రవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలో విస్తృతంగా పోలీసు అదికారుల తనిఖీలు

**-ఎన్నికల నిభందనలను ఉల్లంఘించిన వారిపై 02 కేసులు నమోదు.**

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట కట్ట వేసేందుకు ప్రత్యక చర్యలు.**

**-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి .**





ఆంధ్రప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:

నంద్యాల జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు సిబ్బంది రహదారులలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు బోర్డర్ చెక్పోస్ట్ లలో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విధంగా భద్రతా చర్యలు చేపట్టారు. అక్రమ మద్యం పూర్తిగా అడ్డుకట్ట వేసే విధంగా వాహనాలను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారులపై,ముఖ్యమైన కుడల్లలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. బోర్డర్ చెక్పోస్ట్ ల లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అక్రమ రవాణాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.అక్రమ మద్యం నియంత్రించడానాకి అణువణువు తనిఖీలు నిర్వహించారు.జిల్లా సరిహద్దుల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేసి కర్నాటక,తెలంగాణ మరియు ఇతర జిల్లాలనుండి నంద్యాల జిల్లాలోకి ప్రవేశించే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.పోలీసు అధికారులు గ్రామాల బాట పట్టారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రశాంతంగా జీవించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యక నిఘా ఉంచారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసుల సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో అందరూ సోదరభావంతో మెలగాలని కక్షలు,గొడవలు లేకుండా గ్రామాలలో ప్రశాంతతకు అందరూ సహకరించాలని కోరారు.నాటు సారాయి ,అక్రమంగా మద్యం తరలిస్తున్న ,విక్రయిస్తున్న వారిపైన 10 కేసులు మమోదు చేసి 21 మందిని అరెస్ట్ చేసి 270 లీటర్ల సారాయిని 155 (180 ఎం ల్) మద్యం బాటిళ్లను సీజ్ చేసి సుమారు 4200 లీటర్ల బెల్లం ఊటను ద్వంశం చెయ్యడం జరిగింది.నంద్యాల జిల్లా లోని డోన్ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో రాబడిన సమాచారం మేరకు పేకాట స్టాహోవరాలపై దాడి చేసి పేకాట ఆడుచున్న 07 మంది ముద్దాయిలను కనుగొని 03 అరెస్ట్ చేసి వారి వద్దనుండి %=o%. 16,200/-రూపాయను సీజ్ చెయ్యడం జరిగింది. రోడ్డు బద్రతా,ట్రాఫిక్ నిభందంలు పాటించని వారిపైన 19,600/-రూపాయల జరిమానా విదించడం జరిగింది.మరియు మద్యం తాగి వాహనాలు నడిపైన 11 కేసులు,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని కనిపెట్టి 07 కేసులు నమోదు చెయ్యడం జరిగింది.రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని 119 మందిని ముందస్తు చర్యలలో భాగంగా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దగ్గర బైండోవర్ చేయించడం జరిగింది. ఎన్నికల నిభందనలను ఉల్లంఘించిన వారిపై కోవెలకుంట్ల మరియు ఆళ్లగడ్డ రూరల్ పోలీసు స్టేషన్ లలో 02 కేసులు నమోదు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో ఎవరైనా అక్రమ మద్యం,గంజాయి,నగదు మరియు నాటు సారాయి తయారీ,రవాణా,విక్రయం చేసినవారిపై ,మరియు రోడ్డు బద్రతా,ట్రాఫిక్ నిబందనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.మరియు చట్ట వ్యతిరేఖ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, మరియు పలుమార్లు కేసులలో ఉన్నవారు వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే పిడీ ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వైయస్సార్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఏప్రిల్ 05:
నంద్యాల మండలంలోని గుంతనాల పంచాయతీ పరిధిలోని గుంతనాల రామ్మూర్తి నగర్ ఏ శివరామపురం బి శివరామపురం గ్రామాలలో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు హెల్త్ క్లినిక్ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగింది మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి గ్రామాల ప్రజలను కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మండలంలోని గుంతనాల పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించామని వైఎస్ఆర్ ప్రభుత్వంలో పట్టణాలతోపాటు గ్రామాలను కూడా అభివృద్ధి చేశామని కరోనా సమయంలో గ్రామాలలో ఇటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని తెలుగుదేశం నాయకులు ఏ ఒక్కరు కూడా పట్టించుకోకుండా వారి ఇళ్ళకే పరిమితమయ్యారని ఎన్నికలు వచ్చేసరికి ఓట్ల కోసం తప్పుడు వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని వారికి ప్రజలందరూ తగిన బుద్ధి చెప్పాలన్నారు ఐదు సంవత్సరాల లోనే వైఎస్ఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కంటే ఎక్కువగానే చేశామని సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే పంపించిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డి కె దక్కుతుందన్నారు వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులుగా ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యేగా శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ని ఆశీర్వదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి నంద్యాల మండల అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్ వైసీపీ నాయకులు తిరుపం రెడ్డి సురేంద్రారెడ్డి గాలి రాజారెడ్డి గాలి పుల్లారెడ్డి నాగేంద్ర గౌడ్ జగదీశ్వర రెడ్డి వేణుగోపాల్ మోహన్,కె మని మోహన్ రెడ్డి, ఎస్ రామచంద్ర రెడ్డి, రాజేష్ ,ఏ శివనాపురం వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే బుడ్డాను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు.



ఆంధ్ర ప్రగతి మహానంది, ఏప్రిల్ 05: శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని వేల్పనూర్ లోని తన స్వగృహంలో శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పి. నాగేశ్వరరావు పూలమాలవేసి, పుష్పగుచ్ఛంతోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తనకు సహకరించాలని కోరాగా,బిజెపి నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి .బ్రహ్మం, పి.భాస్కర్, శేషు, మధు, నరసింహా, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త డా. బాబు జగ్జీవన్ రామ్

**-జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 05:స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, దేశ తొలి ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించి అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. షెడ్యూల్ కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అందేవిధంగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన నడిచిన బాట, చూపిన సంస్కరణలు నేటి తరానికి, యువతరానికి ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి దిలీప్ భాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జై మాదిగ సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:**
పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి ఉత్సవాలను జై మాదిగ సేవా సంఘం సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జై మాదిగ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొదమల బెంజిమెన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కొదమల్ల బెంజిమెన్ ఆధ్వర్యంలో ర్యాలీగా పాల్గొని ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు.అనంతరం తప్పెట కళాకారులు జై మాదిగ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొదమల బెంజిమెన్ ను,నంద్యాల జిల్లా అధ్యక్షులు రాజేష్ ను కండువా కప్పి పూల హారాలు వేసి సత్కరించారు.ఈ సందర్భంగా జై మాదిగ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొదమల బెంజిమెన్ మాట్లాడుతూ దళిత జాతి దేవుడు మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బడుగు బలహీనుల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అందరికీ రాజకీయ గురువు గా ఉన్నటువంటి బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుని జయంతి ఉత్సవాలు నంద్యాల జిల్లా కేంద్రంలో జరుపుకోవడం జై మాదిగ సేవా సంఘం సంతోషం, అదృష్టంగా భావిస్తున్నామన్నారు.నిజంగా కూడా భారతదేశం అంతా గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్ తర్వాత బాబు జగ్జీవన్ రామ్ ఇద్దరు దళిత జాతికి రెండు కలలాంటివారని కొనియాడారు బడుగు బలహీనుల అట్టడుగు కు పోయిన వారిని ముందుకు తీసుకువెళ్లిన ఒక గురువుల ఉన్న వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని మైనార్టీలంతా పండుగల జరుపుకునే రోజు అని జై మాదిగ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొదమల్ల బెంజిమెన్ తెలిపారు.
ఈ సందర్భంగా కొదమల్ల బెంజిమెన్ మాట్లాడుతూ డప్పు కళాకారుల కు రాబోయే రాష్ట్ర ప్రభుత్వాలు డప్పు కళాకారులను గుర్తించాలని 40 సంవత్సరాలకే పింఛన్ లాగా ఇప్పుడు ఏ విధంగా ఆటో డ్రైవర్లకు మిగతా వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందో అదే విధంగా డప్పు కళాకారులకు నెలకు 20 వేల రూపాయలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని జై మాదిగ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొదమల బెంజిమెన్ డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు రాజేష్ జిల్లా ఇన్చార్జి చిన్నస్వామి ప్రధాన కార్యదర్శి రాజు నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గోపాల్ నంద్యాల గౌరవం సలహాదారుడు,నంద్యాల నియోజకవర్గము అధ్యక్షుడు రామకృష్ణ బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు కృష్ణ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ జిల్లా నాయకుడు శ్రీను నందికొట్టుకురు నియోజవర్గ అధ్యక్షుడు శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షుడు రవి ఇన్చార్జి రాములు శ్రీశైలం ప్రధాన కార్యదర్శి వెంకట్ నంద్యాల టౌన్ అధ్యక్షుడు సౌడయ్య పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జి మధు నందికొట్టుకురు నియోజకవర్గ ఇన్చార్జి సామ్సన్ మండల అధ్యక్షులురమేష్. రాజు.సంపత్ ఒబులేష్ బలసుబ్బన శ్రీను ఈశ్వరయ్య బుజ్జి జోజప్ప ఒబులేష్ బలసుబ్బన శ్రీను ఈశ్వరయ్య బుజ్జి జోజప్ప మోహన్ రమసుబ్బయ్య నాగాపుల్లయ్య సుబరయుడు పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# వైసిపిఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కి
# ఎస్బిఐ కాలనీలో ప్రజలు బ్రహ్మ రథం





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
నంద్యాలలో ఉన్న టిడిపి నాయకులు ఏ ఒక్కరోజైనా ప్రజలకు వద్దకు వచ్చారా అని ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డిఅన్నారు.రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వనిది. కరోనా సమయంలో నంద్యాల నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి అండగా నిలిచాము... వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డినంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డు ఎస్బిఐ కాలనీలో కౌన్సిలర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది వార్డు ప్రజలు ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వైసిపి అభ్యర్థులగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిది ఎమ్మెల్యే చిల్పా రవిచంద్ర రెడ్డిని గెలిపించాలని వార్డ్ కౌన్సిలర్ విజయభాస్కర్ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ2019లో ఏదైతే హామీలు ఇచ్చామో అవన్ని వైఎస్ఆర్ ప్రభుత్వం నమ్మకంతోటి నెరవేర్చినటువంటి పరిస్థితిఈరోజు మన రాష్ట్రంలో ఉంది అని చెప్పడానికి నేను చాలా గర్వపడుతున్నాను. గతంలో తెలుగుదేశం మేనిఫెస్టోలు పేజీలకి పేజీలు హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చినటువంటి పరిస్థితి లేదు. ఈరోజు జగన్మోహన్ రెడ్డివచ్చి నవరత్నాలు అని చెప్పి తొమ్మిది హామీలని ఇవ్వడం జరిగింది, మరి తొమ్మిది హామీలను నెరవేర్చినటువంటి పరిస్థితి ఈరోజు జగనన్న ప్రభుత్వంలో ఉంది ఎలక్షన్లలో సమయంలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చినారు 2014లో గెలిస్తే నేను ఇవన్నీ చేస్తాను అని చెప్పినాడు అలాగే జింకల పార్క్ బుల్లెట్ ట్రైన్ ఒక్కొక్క జిల్లాకి ఒక హైటెక్ సిటీ కట్టిస్తానని చెప్పి మాట్లాడిన పెద్దమనిషి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చినటువంటి పరిస్థితి లేదు మరి మీ అందరికీ తెలుసు చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా పని చేసి మన నంద్యాలకు ఏమైనా చేశాడంటే ఏమి చేయని పరిస్థితి అందుకే వచ్చే ఎన్నికలలో నంద్యాలను ఎవరు ఈ అభివృద్ధి చేశారో వారిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మభూన్నిసా, ఆర్జియం కళాశాల చైర్మన్ మిద్దె శివరాం, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్,శిరిగిరి రమేష్,చింత శ్రీనివాసులు, సుబ్బరాయుడు, ఆర్ వి సుబ్బారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, పిసి రామచంద్రారెడ్డి, సుధాకర్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మేడ సుబ్బ లక్ష్మయ్య, సుధాకర్, బువనేశ్,రగు, నాగేంద్రారెడ్డి, శంకర్ నాయక్, కృష్ణారెడ్డి, ప్రదీప్ ,మస్తాన్, ముస్తఫా,గిరి, రితేష్ రెడ్డి, మరియు వార్డు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## టీడీపీని వీడి వైఎస్సార్సీపీ లో చేరిన 38వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
నంద్యాల పట్టణం వైఎస్సార్ నగర్ 38వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు ఇటీవల టీడీపీలో చేరడం జరిగింది. వీరంతా తమ భవిషత్తు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉందని గ్రహించి స్థానిక వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి రమణ ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో సొంతగూటికి వైసీపీలో చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వైఎస్సార్ నగర్ కు చెందిన వలు కుటుంబాలు వైఎస్సార్ పార్టీలో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారని, అయితే పలు కారణాలతో వీరంతా టీడీపీలో చేరారని తెలిపారు. వీరి సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు స్థానిక వార్డు ఇంచార్జి రమణ భరోసా ఇవ్వడంతో స్వంత పార్టీని వీడటం సరికాదని గ్రహించి తిరిగి వైసీపీలోకి స్వచ్చందంగా రావడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని వీడి వైసీపీలో చేరిన
# గాండ్ల వంశానికి చెందిన 90 కుటుంబాలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
నంద్యాల పట్టణంలో టీడీపీని వీడిన గాండ్ల వంశానికి చెందిన 90 కుటుంబాలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, శ్రీశైలం వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సమక్ష్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.గాండ్ల వెంకటరత్నం,గాండ్ల జగన్ మోహన్, మాజీ కౌన్సిల్ గాండ్ల రాజేశ్వరి, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, సుధీర్, రమణారావు, రామన్న, నాగేశ్వరరావు, సుంకరి ఎల్లారెడ్డి, బాలాజీ, రమణ, ఉపేంద్ర, జంబులయ్య, ప్రశాంతి, మరియు వారి కుటుంబ సభ్యులు చేరడం జరిగింది. వీరందరికి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మాజీ కౌన్సిలర్ నంద్యాల పట్టణ రెండవ క్లస్టర్ అధ్యక్షుడు పున్నాశేషయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ...గాండ్ల రమణ మరియు వారి వంశీకులు, కుటుంబ సభ్యులు ఒకే మాట, ఒకే నాయకత్వంలో ఉంటూ మాట తప్పని వారిగా పేరు ఉందన్నారు. మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కుటుంబంతో గాండ్ల కుటుంబ సభ్యులకు సన్నిహిత సంబంధం ఉందన్నారు. ఎస్వీ కుటుంబంతో ఎన్నో సంవత్సరాల నుండి రాజకీయంగా, వ్యక్తిగతంగా అనుభందం కొనసాగిస్తున్న గాండ్ల కుటుంబ సభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డి సూచనలు, సలహాల మేరకు, నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఎంతో శుభపరిణామం అన్నారు. పార్టీలో చేరిన వీరందరిని ఎస్వీ కుటుంబం ఎలా చూసుకుంటుందో అలాగే శిల్పాకుటుంబం చూసుకుంటుందని తెలిపారు. గతంలో గాండ్ల రమణ కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే తాను వారి విజయానికి కృషిచేశానని, మెజారిటీతో గెలిపించేందుకు సహకరించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎన్నో సేవలను కల్పిస్తుందని తెలిపారు. అయితే ఈ వ్యవస్థలను జగన్ బలోపేతం చేస్తే అందుకు భిన్నంగా నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు కుట్రలు పన్నారని చెప్పారు. వాలంటీర్ల సేవలను నిలుపుదల చేసేందుకు ఈసీకి ఫిర్యాధులు చేశారని, తద్వారా వృద్ధులు ఎండాకాలంలో పెన్షన్లు పొందేందుకు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి మరో 30 సంవత్సరాలు రాష్ట్రంలో సీఎంగా అధికారం చేపట్టాలని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రగతి సాధించాలని కోరారు. పార్టీ భలోపేతానికి కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. రానున్న ఎన్నికల్లో నంద్యాలలో ఎమ్మెల్యేగా శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## ఓటమి ఎరుగని
## ప్రజానాయకుడు బాబూజగ్జీవన్ రామ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత హక్కుల పరిరక్షకుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి డా. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ.. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో నిమ్న జాతి కులంలో జన్మించిన జగ్జీవన్ రామ్ బాల్యం నుంచే దేశభక్తిని పునికి పుచ్చుకొని జాతీయోద్యమమైన స్వాతంత్ర్య సంగ్రామంలో... పాల్గొని పరాయి పాలకులతో పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు. కేంద్రంలో అనేక కీలక శాఖలకు మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, దేశానికి ఉప ప్రధానిగా సేవలు అందించి దేశ సమగ్రతకు, అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన పరిపాలనా దర్శకుడని తెలిపారు.1971 లో.. పాకిస్తాన్ తో యుద్ధం చేసి గెలుపు సాధించి పెట్టి తూర్పు పాకిస్తాన్ ప్రస్తుతం "బంగ్లాదేశ్" కు స్వాతంత్ర్యం అందించి ప్రపంచంలోనే భారతదేశానికి గౌరవాన్ని, కీర్తిని ప్రసాదింప చేసిన ఘనత ఆ మహానీయునికే దక్కిందన్నారు. జగ్జీవన్ రామ్ మరణించేంతవరకు "ససారాం" లోకసభ స్థానం నుండి 9సార్లు పార్లమెంట్ సభ్యుడుగా ఎన్నికైన ఓటమెరుగని ప్రజా నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత నాల్గవ ఉప ప్రధానమంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్థాపనకు విశేష కృషిగావించిన కృషిపలుడు డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డా. జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి 1వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి మునయ్య, ఎర్రన్న, తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికల్లో మీకు మంచి చేసిన వరకే మీ మద్దతు తెలపాలి.

### -వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 05:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు టేక్కె లో కౌన్సిలర్ కాల్వ సరస్వతి వార్డు ఇంచార్జ్ కాలువ నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి ప్రతి గడప తిరుగుతూ ఆత్మీయంగా పలకరిస్తూ వైఎస్ఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికలలో మంచి చేసిన వారికి మీ మద్దతు తెలపాలని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. 2019 ఎలక్షన్లలో ఏర్పాటుచేసిన మేనిఫెస్టోను తూచా తప్పకుండా ప్రతి ఒక్క పథకాన్ని పేద ప్రజలకు వారి గుమ్మం ముందుకే అందించిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి ఎం ఎం డి ఫరూక్ 17 సంవత్సరాలు అధికారం చేపట్టి మంత్రి పదవులు అనుభవించి నంద్యాలకు ఒక్క శాశ్వతమైన పనిని చేయలేదన్నారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి నంద్యాలకు ఎన్నో శాశ్వతమైన పనులను చేయడమే కాకుండా నంద్యాలకు గుర్తింపు వచ్చే విధంగా సంక్షేమ అభివృద్ధిని చేశామన్నారు. తెలుగుదేశం నాయకులు అభివృద్ధి చేశాం చేసాం అని చెప్పుకోవడం తప్ప ఏం చేశారో చెప్పలేని పరిస్థితి ఇప్పుడు మాత్రం ఓట్ల కోసం ప్రజల గుర్తుకొస్తున్నారు. పదవులు ఉన్నప్పుడు పనులు చేయలేదు కానీ ఇప్పుడు అవకాశం ఇవ్వండి చేస్తాం అనడం ఎంతవరకు సమంజసం, 2019 ఎన్నికలలో వైఎస్ఆర్ ప్రభుత్వం గెలిచినప్పటి నుండి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం జరిగింది. అందుకే ప్రజలు కూడా ఒకసారి ఆలోచించి మంచి చేస్తున్న వారిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిస రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ వైసీపీ నాయకులు టైలర్ శివ కాల్వ నాగరాజు రమణయ్య సుధాకర్. గిరిబాబు ,గురునాథ్, దేవి, సుబ్బారెడ్డి, సుభాషిని, సుధీర్ రెడ్డి,తిరుపం రెడ్డి, గురువయ్య, నబిరసుల్,నూర్,మాలిక్,శాంత కుమారి పాల్గొన్నారు.

## తొలి తెలుగు టీవీ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ కన్నుమూత



ఆంధ్ర ప్రగతి ఏప్రిల్ 05: తొలి తెలుగు టీవీ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ కన్నుమూశారు. హైదరాబాద్ లోని యశోదా ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల క్రితం ఆయన గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానల్ లో ఆయన వార్తలు చదవడం ప్రారంభించారు. టెలీ ప్రాంప్టర్ లేకుండా కేవలం పేపర్ చూసి పదేళ్ల పాటు ఆయన వార్తలు చదివారు. న్యూస్ రీడర్ గా తెలుగు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ పొందారు. రిటైర్ అయ్యేంత వరకు ఆయన వార్తలు చదువుతూనే ఉన్నారు. లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్ మృతి పట్ల రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. శాంతిస్వరూప్ భార్య రోజారాణి కూడా టీవీ యాంకర్ గా పని చేశారు. కొంత కాలం క్రితమే ఆమె కన్నుమూశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.